

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 15 మే 2023 పేజీలు : 04


# కోలాహలంగా హనుమాన్ శోభాయాత్ర



ర్యాలీకి భారీగా తరలివచ్చిన హిందువులు

**హిందూపురం టౌన్, మే 14 ప్రభాతవార్త**

కలియుగ ప్రత్యక్షదైవం, శ్రీరామభక్త శ్రీహనుమాన్ జన్మదినం సందర్భంగా హిందూపురంలో ఆదివారం హిందూసురక్ష సేవాసమితి ఆధ్వర ్యంలో శోభాయాత్ర కోలాహలంగా జరిగింది. సమితి అధ్యక్షులు వైటిపి శ్రీనివాసులు నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. పట్టణంలోని శ్రీసూగూరు ఆంజనేయస్వామి దేవస్థానం వద్దకు వివిధ ప్రాంతాల నుండి హిందువులు భారీగా ద్విచక్రవాహనాల్లో తరలివచ్చారు. వాహనాలకు శ్రీరాముడు, హనుమాన్ చిత్రపటాలతో కూడిన కాషాయజెండాలను ఏర్పాటు చేసుకుని జై శ్రీరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆలయంలో పూజల అనంతరం ర్యాలీ బెంగుళూరు రోడ్డులో ప్రారంభమైంది. చిన్నమార్కెట్ సర్కిల్, మెయిన్‌బజార్, ఎన్‌టిఆర్ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయసర్కిల్, తెలుగుతల్లి విగ్రహం, ముద్దిరెడ్డిపల్లి శివబాలయోగి ఆశ్రమం వరకు సాగిన శోభాయాత్ర దండురోడ్డు మార్గంలో ప్రవేశించింది. 27 అడుగుల ఏకశిల రాతి విగ్రహం ఏర్పాటు చేస్తున్న బైలాంజనేయస్వామి దేవస్థానం వరకు యాత్ర సాగింది. భారీ సంఖ్యలో హిందువులు తరలిరావడంతో పట్టణ ప్రధాన రహదారులు కాషాయమయంతో శోభాయమాన మయ్యాయి. ఈ కార ్యక్రమంలో వివిధ పార్టీలు, సంస్థల ప్రతినిధులు టికె బాబు, చారుకీర్తి, రమేష్‌రెడ్డి, చలపతి, రాయల్ గోపాల్, తెలుగుదేశం పార్టీ అంబికా లక్ష్మినారాయణ, పట్టణాధ్యక్షులు రమేష్, నెట్టప్ప, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తుగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.

## " పక్కా కమర్షియల్ " అధికారులు..

# అక్రమంగా కాంప్లెక్స్ నిర్మాణం

- ❖ భూమి ఒకరిపేరిట.. నిర్మించింది మరొకరి పేరిట
- ❖ ఇది పోరంబోకు భూమిలో.. పోరంబకు పని
- ❖ కొప్పల్ కర్ణాటక మిలటరీ ఎక్స్ సర్వీస్‌మెన్ తీరు
- ❖ వినాయక ఆలయానికి తీవ్ర అడ్డంకిగా మారిన వైనం
- ❖ డబ్బుకు దాసోహమైన అధికారుల భాగోతానికి నిదర్శనం
- ❖ ప్రభుత్వ ఆదాయానికి గండి పడిన అధికార యంత్రాంగం చోద్యం



వ్యవసాయ భూమిలో నిర్మించిన కాంప్లెక్స్

**బొమ్మనహాళ్, మే 14 భ్రాతవార్త**

*" ఓ సామాన్య వ్యక్తి ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకం పొందాలని వస్తే ఆధార్, ఓటరు, ఇతర ప్రభుత్వ కార్డుల్లో ఓ అక్షరం తప్పు ఉన్నా అందుకు అధికారులు ససేమిరా అంటూ ప్రభుత్వ అధికార యంత్రాంగం ఒక్క సారిగా అనర్హత జాబితాలో చేర్చి చుక్కలు చూపే రోజులివి. అదే ఓ డబ్బున్న వ్యక్తి పోరంబోకు భూమిలో పోరంబోకు పనులు చేసినా.. అధికార యంత్రాంగం ఉత్సాద్.. అంటూ వత్తాసు పలికి మరి ఆకుల్లో అనుమతులు ఇచ్చి సుమారు 3 కోట్ల విలువ చేసే పోరంబోకు భూమిలో పక్కా కమర్షియల్ కాంప్లెక్స్‌కు పచ్చ జెండా ఊపి మరీ స్వామి భక్తి చాటి ప్రభుత్వ నిబంధనలను కమర్షియల్ ముందు మోకరిల్లేలా చేసిన వైనం. ఇవాళ సర్వత్రా విమర్శల పాలు అవుతోంది. ఇదేమి స్వామి నోరెళ్లబెట్టుకుంటున్నారా..? ఏంటి కమర్షియల్..? అసలు కాంప్లెక్స్ ఏంది.. ? ఎవరా వ్యక్తి.. ? ఇంతకీ ప్రభుత్వ యంత్రాంగం చేసిన పని ఏమిటి..? అనే సందేహాల ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే వార్త ప్రజెంట్ చేసిన కథనంలోకి వెళ్లాల్సిందే"..!*

అసలు విషయంలోకి వెళ్లే ముందు ఓ చిన్న మాట ఈ తతంగం అంతా హైకోర్టు మెట్లు ఎక్కి వాజ్యం కూడా కొనసాగుతోంది. ఇప్పుడు అసలు కథలోకి వెళ్దాం.. కర్ణాటక రాష్ట్రం కొప్పాల్ జిల్లా వాసి ఆంధ్రలోని అనంతపురం జిల్లా పరిధిలోని రాయదుర్గం సెగ్మెంట్‌కు చెందిన బొమ్మనహాల్ మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామ నివాసం అయిన ఓ మహిళతో వివాహమైంది. ఇతను మిలటరీలోని ఎక్స్ సర్వీస్ మెన్. దీంతో ఏ ప్రభుత్వం ఎంత విస్తీర్ణంలో అటు కర్ణాటక. ఇటు ఆంధ్రలో ఎక్కడెక్కడ భూ కేటాయింపు చేసిందో తెలియని విషయం. ఆ విషయం ఆరా తీయాల్సి న బాధ్యత అధికారులదే. ఇందులో భాగంగా తనకు ఉద్దేహాల్ భూ కేటాయింపు జరిగిందని, సంఘటిత ఎక్స్ సర్వీస్ మెన్ చెప్పుకుంటున్నాడని అధికారులు సెలవిచ్చారు. మిలటరీ ఎక్స్ సర్వీస్‌మెన్ తన ఐడి కార్డులో శివప్ప గౌడ్‌గా ఉండగా, అదే డీ పట్టా భూమిలో శేఖర్‌గౌడ్ పేరిట ఉద్దేహాల్ అంతర్జాతీయ బళ్లారి రహదారి వినాయక ఆలయం వద్ద సర్వే నెంబర్ 238-1, 2, 239-2 భూ సర్వే నెంబర్లలో మొత్తం 3.01 విస్తీర్ణంతో రెవెన్యూ శాఖ కేటాయింపు జరిగినట్లు స్పష్టంగా ఉంది. ఇలా వ్యక్తుల పేర్లు వేరుకాగా ఆ రెండింటిలో ఎక్స్ సర్వీసు మెన్ ఫోటో మాత్రం ఒకటిగా ఉంది. ఈ నేపథ్యంలో అగ్రికల్చర్ గోడౌన్ నిర్మించేందుకు పంచాయితీ, రెవెన్యూ శాఖకు దరఖాస్తు పెట్టాడు. ఇందుకు పంచాయితీ అనుమతి ఇవ్వగా వెంటనే ఏకంగా ఆర్డిఓకు ఆగమేఘాలపై రెవెన్యూశాఖ విన్నవించి క్షేత్రస్థాయిలో వెళ్లి మరీ తూతూ మంత్రింగా పరిశీలన జరిగింది. పక్కా కమర్షియల్‌కాంప్లెక్స్‌కు రెవెన్యూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి కమర్షియల్ ప్యాకేజీ అధికారులు బుజించి స్వామి భక్తి చాటుకున్నారని ఆరోపణలు విస్తృత స్థాయిలో పాకాయి. తీరా అక్కడ చూస్తే అగ్రికల్చర్ గోడౌన్ కాదుకదా కనీసం దాని ఆనవాళ్లు కూడా లేవు. పక్కా కమర్షియల్ అధికారులు ఊ కొట్టినా కాంప్లెక్స్ అనితి కాలంలో ప్రారంభానికి ముస్తాబైంది. భూమి ఒకరి పేరిట, నిర్మించింది మరొకరి పేరిట. ఇది పోరంబకు భూమిలో అందరి హస్తంతో పోరంబోకు పనికి ఆపన్నహస్తం అందించి కీర్తి గడిస్తున్నారని పబ్లిక్ టాక్. ఎక్స్ మిలటరీ మ్యాన్ తీరు అక్కడే ప్రసిద్ధి గాంచిన పురాతన వినాయక ఆలయానికి తీవ్ర అడ్డంకిగా మారిన వైనాన్ని భక్తాదులు జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది. డబ్బుకు దాసోహమైన అధికారుల వైఖరి, ఇందుకు అద్దం పడుతోందని సర్వత్రా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలా చేసిన అధికారులు చోద్యం తీరు విమర్శలకు దారి తీస్తూ.. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మాజీ సర్పంచు శ్రీ మారుతిప్రసాద్ ఆలయ పర్యవేక్షకుడిగా ఉండి ఆలయ దేవాదాయ శాఖ భూమి 18 ఎకరాలు ఉండగా కాంప్లెక్స్ నిర్మాణాన్ని ఎలా చేపడుతారని పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఆధికారులు పెడచెవిన పెట్టారని మాజీ సర్పంచు మారుతి ప్రసాద్ ఆరోపించారు. ఈ క్రమంలోనే కాంప్లెక్స్ నిర్మాణం ఆలయానికి పెద్ద ఇబ్బంది అవుతుందని నిర్మాణ దారుడికి అధికారులకు భక్తులు గ్రామస్తులు మొరపెట్టుకున్నా పరిస్థితుల్లో మార్పు రాకపోవడం సోచనీయం అని వారు అంతా ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచు ఆలయం తరుపున పోరంబోకు స్థలంలో అక్రమ నిర్మాణ షాపింగ్ కాంప్లెక్స్‌పై హై కోర్టులో పిల్ వేశారు. అగ్రికల్చర్ గోడౌన్‌కు అనుమతి తీసుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం.? భూ యజామని..రైతు పేరు ఒకలా..? కాంప్లెక్స్ కట్టిన మిలటరీ వ్యక్తిపేరు వేరేలా ఉండటం..? ఇంత ఘోరంగా పోరంబోకు భూమిలో పోరంబోకు పనికి పచ్చ జెండా ఊపిన అధికారుల పాత్ర దారులపై అసలు సిసలైన విచారణ జరిపి చర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు, మాజీ సర్పంచు, గ్రామస్తులు, భక్తాదులు కోరుతున్నారు. వినాయకుడి గుడికి అడ్డంగా మారిన అక్రమ కాంప్లెక్స్‌ను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పై విషయమై తహాశీల్దారు శ్రీనివాసులు, ఎంపిడిఓ షకీలా బేగం, ఇఓపిఆర్‌డి విజయమ్మలను వివరణ కోరగా.. విచారించి పరిశీలిస్తామని దాటవేశారు.

# చంద్రబాబులా ఊతకర్రలు అవసరం లేదు

- సొంతంగానే పోటీ చేసి 151 స్థానాలకుపైగా సాధిస్తాం.. - పవన్ ఎమ్మెల్యేగా గెలిస్తే.. తర్వాత మాట్లాడదాం

- లబ్దిదారులను ఓటర్లుగా మార్చండి - రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మే 14 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడులా ఊత కర్రలు అవసరం లేదని సొంతంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని రాష్ట్ర మంత్రి, రీజనల్ ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగర సమీపంలోని వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి రిసార్ట్‌లో ఆదివారం జేసిఎస్ కన్వీనర్ల సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడంతో అందుకు కారకులైన జేసిఎస్ కన్వీనర్లను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి మంత్రి చేతులు మీదుగా సత్కరించారు. జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అందుకు కారకులైన ప్రజా ప్రతినిధులు, జేసిఎస్ కన్వీనర్లను పార్టీ శ్రేణులను అభినందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ చేరుతున్నాయన్నారు. ఇందులో టీడీపీ వారు కూడా లబ్దిదారులుగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన టీడీపీ నేతలు వైసీపీ పార్టీ ఇవ్వడం లేదని ప్రజల సొమ్ము ఇస్తున్నారని చెబుతున్నారన్నారు. అయితే వారి వద్దకు వెళ్లి గతంలో 14 ఏళ్లపాటు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు సంక్షేమ పథకాలు మీకెందుకు రాలేక పోయాయని, వారికి వివరించి రానున్న ఎన్నికల్లో వారు కూడా వైసీపీకే ఓటు వేసేలా జేసిఎస్ కన్వీనర్లు పార్టీ నేతలు చొరవ చూపాలని సూచించారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే అందాయని, నేడు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో లబ్దిదారులంతా వైసీపీ వెంట నడిచేలా చూడాలన్నారు. ఇదే సందర్భంలో జనసేన, టీడీపీ పొత్తుల వల్ల వైసిపి భయపడుతోందన్న ప్రతిపక్ష ఆరోపణలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిప్పి కొట్టారు. రాజకీయంగా చంద్రబాబునాయుడులా తాము ఊత కర్రలు పట్టుకుని నడిచే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఒకటే చెప్పారు. ఇప్పుడు ఒక్కటే చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ మేము పొత్తు పెట్టుకోమని, ప్రజల్లోకే వెళ్లి మా విధానాలను వివరించి ఓటు అడుగుతామన్నారు. రానున్న ఎన్నికల్లోకూడా గత ఎన్నికల్లో మాదిరి 151 స్థానాలకుపైగా గెలుపొందుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్‌కు రాజకీయ అవగాహన లేదని ముందు పవన్ కళ్యాణ్ ఎక్కడ పోటీ చేస్తాడో నిర్ణయించుకుని అక్కడ గెలిస్తే.. ఆయన గురించి తిరిగి మాట్లాడుతామని ఎద్దేవా చేశారు.



జెసిఎస్ కన్వీనర్లను సన్మానిస్తున్న మంత్రి

కార్యక్రమంలో రాప్తాడు, శింగనమల ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్ రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, ఎగ్గుల శ్రీనివాసులు, నరసింహులుతోపాటు పలు నియోజకవర్గాల పరిశీలకులు, జేసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## శ్రీనెట్టికంటుని సన్నిధిలో

# నేత్రానందకరంగా శ్రీరామపట్టాభిషేకం



శ్రీరామపట్టాభిషేకం కార్యక్రమంలో, ప్రాకారోత్సవ విశేష కార్యక్రమాలలో గైర్హాజరుగా ఇఓ, ఆయన సతీమణి హాజరుగా కార్యక్రమాల పర్యవేక్షణగా నిర్వహణ దృశ్యము

- విశేష పుష్పములతో తోమాలసేవలో స్వర్ణ వజ్రకవచధారణలో శ్రీనెట్టికంటుడు
- శ్రీస్వామివార్లకు శాస్త్రోక్తంగా అభిషేకాలు, బలిహరణ, గర్భాలయ గోపుర కలశంకు మహా కుంభాభిషేకం, ఆలయ ప్రాకారోత్సవ కార్యక్రమాలు
- విశేష అలంకరణలో ఉష్ట్ర (ఒంటె) వాహనంపై శ్రీనెట్టికంటుడు ఆలయ ప్రాకారోత్సవం
- శోభాయమానంగా ముగిసిన శ్రీహనుమజ్జయంతి మహోత్సవ వేడుకలు...

**గుంతకల్లు, మే 14 ప్రభాతవార్త**

రాయలసీమలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం ప్రతీతి. దక్షిణాది శ్రీహనుమజ్జయంతి మహోత్సవాల ముగింపును పురస్కరించుకుని 5వరోజు ఆలయ యాగశాల మండపంలో శ్రీరామపట్టాభిషేకం కార్యక్రమం నిర్వహణ నేత్రానందకర తీరులో మహోత్సవ వేడుకలను వైభవంగా ముగించారు. వైశాఖ బహుళ నవమి,దశమి ఆదివారం శ్రీహనుమద్ జయంతి మహోత్సవంను పురస్కరించుకుని ఆలయంలో ఉదయం యధావిధిగా శ్రీస్వామి వారికి ప్రాతఃకాల పూజలతో ప్రారంభమై ఆరాధన, వేద, సుందరకాండ,మన్యుసూక్త పారాయణ పఠనముతో హోమము నిర్వహణ, శ్రీరామ, శ్రీ ఆంజనేయ మూలమంత్ర అనుష్టానములు తదితర కార్యక్రమాలను శాస్త్రీయంగా చేపట్టారు. అలాగే ఆలయ యాగశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదిక ఏర్పాట్లలో శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సహిత,ఆంజన్న స్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు గంధంతో అలంకరించి పూర్ణకుంభ కళశాలతో అభిషేకాలు నిర్వహించి, విశేష పూజలతో శ్రీ రామపట్టాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా పలు విశేష కార్యక్రమాల్లో భాగంగా దీక్షాహోమం,బలిహరణ, పూర్ణాహుతి,కలశోద్వాసన, శ్రీస్వామి వారి అవభృథము

మిగతా 2లో...

## ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించే వరకు

# ఉద్యమం ఆగదు

- ఏపి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**హిందూపురం, మే 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులకు రావాల్సి న వేల కోట్ల బకాయిల చెల్లింపులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరికి వ్యతిరేకంగా ప్రాంతీయ సదస్సు లతో ఉద్యమాలు చేస్తున్నామని ఏపి జెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఆదివారం సత్యసాయి జిల్లా హిందూపురం రెవెన్యూ కార్యాలయంలో జెఎసి నాయకులతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే కార్యక్రమంలో భాగంగా మూడవ దశ ఉద్యమం జరుగుతోందన్నారు. ప్రాంతీయ సదస్సు లకు శ్రీకారం చుట్టామని ఇటీవల శ్రీకాకుళంలో నిర్వహించగా రెండవది ఈ నెల 17న ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగుల సదస్సు ను అనంతపురంలో ఏర్పాటు చేశామన్నారు. జూన్ 8న గుంటూరులో, మరో నాలుగు చోట్ల సదస్సు లు జరుపుతామన్నారు. మాకు 2018 నుండి రావాల్సి న డిఎలపై ప్రభుత్వం లెక్కలు కూడా చూపడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరెండర్ లీవ్‌ల నుండి 2 వేల కోట్ల రూపాయలు, రెండు డిఎలకు 3 వేల కోట్లు జిపిఎఫ్‌లో పడాల్సి వుందన్నారు. పెన్షనర్లకు 1800 కోట్ల బకాయిలు వున్నాయని, 11వ పిఆర్‌సి ఒప్పందం ఇంత వరకు నెరవేరలేదన్నారు. 62 ఏళ్ల సర్వీసును కొన్ని విభాగాల ఉద్యోగులకు మాత్రమే పెంచి ప్రభుత్వం అస్పష్టవైఖరి పాటిస్తోందన్నారు. సిపిఎస్ రద్దు ఎందుకు చేయడంలేదన్న ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచలేదన్నారు. ఏపిఎన్‌జిఒ జెఎసి తమ ఉద్యమానికి మద్దతు ఇస్తామని చెప్పిందన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా 175 మంది ఎమ్మెల్యేలు, 25 మంది ఎంపిలను కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించడం జరుగుతుందన్నారు. తదుపరి ఛలో విజయవాడ కార్యక్రమం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా జెఎసి అధ్యక్షులు మైనుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఏపిజెఎసి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు

# చంద్రబాబు వెంట్రుక కూడా పీకలేరు

- నాలుగేళ్లుగా చంద్రబాబును జైలుకు పంపాలని చూస్తున్నారు

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




వేడుకలలో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**అనంతపురం మే 14 ప్రభాతవార్త బ్యూరో**

నాలుగేళ్లుగా చంద్రబాబును జైలుకు పంపాలని చూస్తున్న వైసిపి ప్రభుత్వం కనీసం ఆయన వెంట్రుక కూడా పీకలేక పోయిందని

మిగతా 2లో...

## విద్యాశాఖ కమీషనర్ ఆదేశాలు బేఖాతర్...!

- టీచర్ల డిప్యూటేషన్లను రద్దు చేయని వైనం

- ఇదీ ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారుల తీరు



శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌ఛార్జ్ డీఈవోతో కలిసి హిందూపురం నియోజకవర్గంలో నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న అనంత జిల్లా పిడి మొరార్జీ యాదవ్

**అనంతపురం న్యూటౌన్,మే 14 ప్రభాతవార్త**

కమీషనర్ ఆదేశాలు-ఉత్తర్వులను అమలు చేయాల్సి న బాధ్యత జిల్లా అధికారులపై వుంది. కానీ ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు కమీషనర్ ఆదేశాలను ఏమాత్రం పాటించకుండా టీచర్లు-హెచ్‌ఎంలను నేటికీ డిప్యూటేషన్లపై కొనసాగిస్తుండటం గమనార్హం.

రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ డిప్యూటేషన్లపై పనిచేస్తున్న టీచర్లు-హెచ్‌ఎంలను వెంటనే రిలీవ్ చేయాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం దండువారిపల్లి ప్రైమరీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్న మారుతి డిప్యూటేషన్‌పై అనంతపురం డీఈవో ఆఫీసు ఏపివోగా విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే

మిగతా 2లో...

# పల్లెకే ప్రజా మద్దతు..

- అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల మధ్యనే..!

- ఓ కేంద్ర ప్రముఖ సంస్థ సర్వేలో వెల్లడి..!



యువనేతతో పల్లె రఘునాథరెడ్డి

**కదిరి, మే 14 ప్రభాతవార్త**

అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల మధ్యనే. ప్రజలకు కష్టం వస్తేనే ఆలస్యం చేయకుండా అందరికంటే ముందే ఉండి వారికి అండగా నిలబడుతూ.. ప్రమాదాల భారిన వారి గురించి తెలిస్తే 108 కంటే ముందుగానే ఘటన ప్రదేశానికి చేరుకుంటారు. విద్యా వంతులకు అండగా నిలబడుతూ.. నిరుద్యోగులకు బాసట కల్పిస్తూ పార్టీ కార్యకర్తలకు,

మిగతా 2లో...

# ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టండి

- ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి



రాప్తాడు రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సాకే హరి

రాప్తాడు, మే 14 ప్రభాతవార్త

దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్సీ, సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి కోరారు. ఆదివారం రాప్తాడు రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డిని కలిసి దళిత, గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై నిత్యం దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకోవాలన్నారు. భూములు, ఇల్లు, గడ్డి వాముల సమస్యలు అధికంగా ఉన్నాయని చివరకు స్మశాన వాటికలు వదలడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కుల వివక్షత పాటిస్తున్నారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కావాలన్నందుకు దాడులకు తెగబడుతున్నారని వాపోయారు. న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళితే.. కౌంటర్ కేసులు నమోదు చేయడం అన్యాయం అన్నారు. మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేదని హత్యాచారం చేసి చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి నింధితులను కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుల వివక్షత చూపడం నేరమని గ్రామాల్లో సామాజిక సదస్సులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు పూసల మధు, హంపాపురం శివ, రేకులకుంట రామాంజినేయులు, గాండ్లపర్తి నల్లప్ప, లక్ష్మన్న, కుళ్లాయప్ప, రాజు, బాల, రామకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

# అనుయాయుల విందుకు హాజరైన ఎమ్మెల్యే



స్థానిక నాయకులతో కలిసి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి, మే 14, ప్రభాతవార్త

యాడికి మండలం టి.కొత్తపల్లిలో తన అనుయాయులు ఆదివారం ఏర్పాటు చేసిన విందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. దివంగత జడ్పీటీసీ మాజీ సభ్యులు పులినాయుడు సోదరులు వెంకటప్ప,చిదంబరి నాయుడు తదితరులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న ఆయన స్థానిక నాయకులతో ముచ్చటించారు. తెదేపా మాజీ కన్వీనరు విజయనాయుడు, తెదేపా సీనియర్ కార్యకర్త నారాయణరెడ్డి, పారిశ్రామికవేత్త కరుణాకర్, పులినాయుడు కుమారుడు శ్రీనాథ్, సర్పంచి సంజీవరాయుడు తదితరులతో ఆయన స్థానిక పరిస్థితులపై మాట్లాడారు. తెదేపాకు మంచి పట్టున్న ఈ గ్రామంలో పులినాయుడు వర్గం వైకాపా వైపు మొగ్గుచూపడం విశేషం.

# మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు

యాడికి, మే 14 ప్రభాతవార్త



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని యాడికి, రాయలచెరువు, తదితర గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఆయా ఆలయాల కమిటీల సభ్యులు, భక్తుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. యాడికి చింతవనం ఆంజనేయస్వామి ఆలయంలో, రాయలచెరువులోని చందన రైల్వేగేటు వద్ద వున్న ఆలయం వద్ద భక్తుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాతఃకాలం నుండి స్వామివారికి అభిషేకాలు, అర్చనలతో పాటు కుంకుమార్చనలు, మహామంగళ హారతి, గీతాపారాయణం, అనంతరం రామాయణంలోని హనుమంతుని విశిష్టత గురించి అర్చకులు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఈతకు వెళ్లి యువకుడు మృతి

యాడికి, మే 14 ప్రభాతవార్త



మృతి చెందిన హాజీబాబా

మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం హాజీబాబా (17) అనే యువకుడు ఈతకు వెళ్లి మృతి చెందినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. హాజీబాబా మరో ఇద్దరు యువకులతో కలిసి గ్రామానికి సమీపంలోని వీరమ్మవంకలో మధ్యాహ్న సమయంలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు లోతు ప్రాంతానికి వెళ్లి బయటకు రాలేక మునిగిపోయాడన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి తరలివెళ్లి గ్రామస్తుల సహాయంతో యువకున్ని బయటకు తీసి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై ఫిర్యాదు స్వీకరించినట్లు ఎస్ఐ తెలిపారు.

# హనుమాన్ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

- జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు అన్నదానం

రాప్తాడు, మే 14 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన ఆలయాలలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు. జయంతి సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన అంజనేయస్వామికి అభిషేకం నిర్వహజంచి రకరకాల పూలు పండ్లతో అలరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా గ్రామంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా ఆంజినేయస్వామి జయంతి జరుపుతామని అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



స్వామిని అలంకరించిన దృశ్యం

# రామచంద్రారెడ్డిని కలిసిన తరిమెల కోనారెడ్డి

శింగనమల, మే 14 ప్రభాతవార్త



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పూల బొకేను అందిస్తున్న తరిమెల కోనారెడ్డి

జిల్లా పర్యటన నిమిత్తం అనంతపురంకి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ అటవీ పర్యవరణ, భూగర్భ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆదివారం మాజీ ఏడిసిసి బ్యాంకు ఛైర్మన్ తరిమెల కోనారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట శింగనమల మండలం వైసీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలను చర్చించినట్లు తెలుస్తోంది.

# జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణకు సన్మానం

శింగనమల, మే 14 ప్రభాతవార్త



వెంకట రమణను సన్మానిస్తున్న దృశ్యం

మండల జేసిఎస్ కన్వీనర్ వెంకటరమణను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గ్రీన్ ఫుడ్ రీసోర్స్ నాగిరెడ్డిపల్లిలో జరిగిన జేసిఎస్ మండల ఇన్‌చార్జ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న మెగా పీపుల్ సర్వే లో రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని జేసిఎస్ మండల ఇన్‌చార్జ్ వెంకట రమణను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సాఫ్ట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరానికి స్పందన



శిక్షణా శిబిరంలో కోచ్ మరియు విద్యార్థులు

అనంతపురం,క్లాక్‌టవర్,మే 14,ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా గ్రామంలో నిర్వహిస్తున్న సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరానికి స్పందన లభిస్తోంది.సాఫ్ట్ బాల్‌తో పాటు,క్రికెట్,టెన్నిస్,జూడో,ఆర్చరీ, హాకీ,ఫుట్ బాల్ తదితర క్రిడలలో ఇక్కడ శిక్షణను అందిస్తున్నారు.జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి విద్యార్థులు ఆయా క్రీడలలో శిక్షణ పోందుతున్నారు.ముఖ్యంగా సాఫ్ట్ బాల్ క్రీడ వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 5న ప్రారంభమై ంది. 25తో ముగియనున్నది.ఇందులో బాలురు 40 మంది,బాలికలు 35 మంది శిక్షణ పోందుతున్నారు.ఇక్కడ శిక్షణ పోందిన విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని జిల్లా సెక్రెటరీ మధు,కోచ్ నాగేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ ప్రతి ఏటా వేశవి శిక్షణ శిభిరం నడుస్తోందని,ఆర్డిటి సంస్థ విద్యార్థులకు ఉచిత భోజన వసతితో పాటు సౌకర్యం కల్పిస్తోందన్నారు. విద్యార్థులకు సాఫ్ట్ బాల్ శిక్షణతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్,స్పోకన్ ఇంగ్లీష్,డ్రాయింగ్,పెయింటింగ్ తదితర శిక్షణా కార్యక్రమాలు కూడా ఈ సమ్మర్ క్యాంపులో ఉన్నాయన్నారు.శక్షణలో నైపుణ్యం సాధించాన విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గోనడానికి అర్హత సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ఓసిడిఓ పోస్టుకు మరల నోటిఫికేషన్

- ఇది వరకు నోటిఫికేషన్‌లో ఒక దరఖాస్తు

అనంతపురం న్యూటౌన్, మే 14 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (జిసిడిఓ) పోస్టుకు డీఈఓ/ఏపిసి ఎం.సాయిరామ్ ఆదివారం రెండోసారి నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఆసక్తిగల మహిళ హెచ్‌ఎంలు, ఎంఈఓలు, డైట్ కళాశాల లెక్చరర్లు ఓజిసిడిఓ పోస్టుకు సంబంధిత ఫారమును పూర్తి చేసి, విద్యార్హత పత్రములను జత పరచి ఈ నెల 16వ తేదిన మధ్యాహ్నం 3 గంటలలోపు అనంతపురంలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో అందజేయాలన్నారు. దరఖాస్తు ఫారాలు సమగ్ర శిక్ష ఏటిపి బ్లాక్ స్పాట్‌లో పొందాలన్నారు. ఈ పోస్టుకు గత నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఒక దరఖాస్తు మాత్రమే వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా మరొకసారి నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించడంతోనే రెండోసారి నోటిఫికేషణ్ జారీ చేసినట్లు డిఈఓ, ఏపిసి తెలిపారు.

# రాయలసీమ మహాకవిసమ్మేళనం కవితలకు ఆహ్వానం

అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ సాంస్కృతికోద్యమంలో భాగంగా రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన అధ్యయన, అభివృద్ధి కేంద్రం నిర్వహిస్తున్న ఏడవ రాయలసీమ మహా కవి సమ్మేళనంలో కవులు పాల్గొనాలని కార్యక్రమ సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాల వేదికన మే 28న కవిసమ్మేళనం నిర్వహిస్తామని, రాయలసీమ కీలక సమస్యలు-భవితవ్యం ఇతివృత్తంగా కవితలు రాసి మే 25లోపు 9962544299 వాట్సాప్ నెంబరుకు పంపాలని కోరారు. కవులకు ప్రశంసాపత్రాలతోపాటు, కవితలను సంకలనం ప్రచురిస్తామని సభ్యులు వాసంతి, రవికుమార్, నాగశేషారెడ్డి, నిర్మల తదితరులు పేర్కొన్నారు.

# దుర్గం సర్పంచు రామాంజినేయులును పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మే 14 ప్రభాతవార్త



సర్పంచు సంఘటన వివరాలు తెలుసుకుటున్న ఆలూరు సాంబశివారెడ్డి

దాడి ఘటనలో గాయపడి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నార్పల మండలం దుర్గం గ్రామానికి చెందిన సిద్దరాచర్ల పంచాయితీ సర్పంచు రామాంజినేయులను రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రామాంజినేయులు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. గొడవకు గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా పోలీసులకు తెలియజేయడం జరిగిందని పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకుంటారన్నారు. ఆయన వెంట ఎంపిపి నాగేశ్వర్‌రావు, బండ్లపల్లి ఎంపిటిసి శంకర్ యాదవ్, గంగనపల్లి సర్పంచు కుళ్లాయిరెడ్డి, వైకాపా నాయకులు వెంకటనారాయణరెడ్డి, ఎంపిటిసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సమావేశంలో టిడిపి జిల్లా నేతలతో దండు శ్రీనివాసులు



మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో దండు శ్రీనివాసులు

శింగనమల, మే 14 ప్రభాతవార్త

నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు ఆదివారం జిల్లా కేంద్రంలోని కమ్మభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతోపాటు ఈ ఉత్సవాల్లో అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శింగనమల ఎస్ఐగా బాలకృష్ణయ్య

శింగనమల, మే 14 ప్రభాతవార్త



ఎస్.ఐ. బాలకృష్ణయ్య

శింగనమల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డి.శ్రీనివాసులు పెద్దవడుగూరుకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఆదివారం శింగనమల ఎస్ఐగా బాలకృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ బాలకృష్ణయ్యకు ఏఎస్ఐ వలి, ఖాదర్‌బాషా, సాయి, ఇక్బాల్ బాషా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# 108 డ్రైవర్‌ను పరామర్శించిన వజ్ర



డ్రైవర్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, మే 15,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కమతం పల్లి వద్ద గత రెండు వారాల క్రితం జరిదిన బస్సు మరియు ఆంబులెన్స్ 108 వాహనం ప్రమాదవశాత్తు ఢీకొనడంతో నంబులపూలకుంట మండలం మునగలవారిపల్లి గ్రామానికి చెందిన ఆంబులెన్స్ డ్రైవర్ లోకేష్ తీవ్రంగా గాయపడటం జరిగింది. విషయం తెలుసుకున్న భారతీయ జనతాపార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి పరామరి ్శంచి కొంతం ఆర్థికసహాయం అందజేయడం జరిగింది. అలాగే 108కు సంబంధించిన జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి లోకేష్ కుటుంబం కటిక పేదవారు అని తగిన న్యాయం చేయాలని చెప్పడం జరిగింది. వీరితో పాటు మైనార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి బాబ్‌జాన్, ఇంతియాజ్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



రూ. 2లక్షలు విరాళం అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి



స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు

నల్లచెరువు, మే 15,ప్రభాతవార్త:

మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, ఆలయ ఈఓ రామాంజినేయులు, అర్చకులు దాసరి నాగరాజుల ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనానికి వచ్చు భక్తులకు అన్నదనా కార్యక్రమానికి రాజపోషకులు కదిరి దేశాయ్‌సుబ్బారెడ్డి హాస్పెటల్ డాక్టర్ నాగేంద్రకుమారెడ్డి, వారి సతీమణీ అరుణ వారి కుటుంబ సభ్యులు స్వామివారి అన్నదాన కార్యక్రమానికి రూ. 10116 రూపాయలు విరాళం అందజేశారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి పనులకోసం పి.కొత్తపల్లికి చెందిన బెంగుళూరులో వ్యాపారవేత్త అయిన చంద్రశేఖర్‌రెడ్డి రూ. 2లక్షల రూపాయలు చైర్మెన్ భాస్కర్‌రెడ్డికి అందజేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహం ఊరేగించి భజన బృందాలు, భక్తి గీతాలతో స్వామివారికి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ అఫిషియో మెంబర్ ఆంజినేయులు దాస్, ఏపిఎస్ ఆర్‌టిసి ఏడిసి ఉత్తన్న, కమిటీ సభ్యులు సూర్యనారాయణ, గోవిందరెడ్డి, ఎక్స్ అపిషియో మెంబర్ రామచంద్ర మరియు భక్తులు పాల్గొన్నారు.

# కుమ్మర శాలివాహన హిందూపురం పార్లమెంట్ సాధికారిక కమిటీ అధ్యక్షులుగా భానుకోట రామాంజినేయులు

అనంతపురం రూరల్,మే14ప్రభాతవార్త:



కుమ్మర రామాంజినేయులు

కుమ్మర శాలివాహన హిందూపురం పార్లమెంట్ సాధికారిక కమిటీ అధ్యక్షులుగా భానుకోట రామాంజినేయులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేసినట్లు మాజీ మంత్రి పరిటాల సునీత,యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మర శాలివాహన హిందూపురం పార్లమెంట్ సాధికారిక కమిటీ అధ్యక్షులుగా భానుకోట రామాంజినేయులు లను ఎంపిక చేయడం జరిగిందని హిందూపురం పార్లమెంట్‌లో గల కుమ్మర కులస్థుల సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకవచ్చి వాటిని పరిష్కారానికి కృషి చేయాలని భానుకోట కుమ్మర రామాంజినేయులు కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కుమ్మర రామాంజినేయులు మాట్లాడుతూ నామీద నమ్మకంతో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్,మాజీ మంత్రి పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్‌లు కుమ్మర శాలి వాహన హిందూపురం పార్లమెంట్ సాధికారిక కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేయా దం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా హిందూపురం పార్లమెంట్ లో గల కుమ్మర కులస్థుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యలను రాష్ట్ర కమీటీ దృష్టికి తీసుకపోవడం జరుగుతుందన్నారు. నా ఎంపికకు సహకరించి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, అలాగే రూరల్ మండల టిడిపి నాయకులందరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



భక్తాదులకు అన్నదానం చేస్తున్న కాలనివాసులు

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

బుక్కరాయసముద్రం మే 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని గాంధీనగర్‌లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు గణంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్బంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా స్వామి వారికి గణపతి పూజ,అభిషేకం,పంచామృతభిషేకం, ఆకుపూజ, మహామంగళ హారతి నిర్వహించినట్లు ఆలయం అర్చకులు ప్రకాష్‌స్వామి తెలిజేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలు గాంధీనగర్‌తో పాటి, నార్పలరోడ్డులోని ఆంజనేయస్వామి,ఇందిరమ్మకాలని. దేవరకొండ సమీపంలోని కంకర మిషన్‌వద్ద ఉన్న స్వామికి, బుక్కరాయ సముద్రంలోని తేరుబజారు వద్దఉన్న స్వామివారికి హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్‌వాసులు అంజి,వరికూటి కుళ్ళాయిరాజ్, ఆదినారాయణ, సూరి,భాస్కర్‌నాయక్, వీరా,రాము, రాజ్, ఎర్రిస్వామి, రాఖీ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి

పామిడి, మే 14 ప్రభాతవార్త



శ్రీ కోట వరాంజనేయస్వామికి పూజలు చేపడుతున్న వైసీపీ నాయకులు

స్థానిక శ్రీ అనఘా ఆత్రేయ దత్త, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ కోట వరాంజనేయ స్వామి, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీ ఆంజనేయస్వాముల దేవాలయాల్లో ఆదివారం శ్రీ హనుమాన్ జయంతిని వందలాది భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు పూజలు జరిపారు. వేకువ జాము నుండే దేవాలయాలకు చేరుకున్న భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో పూజలు చేపడుతూ తమ తమ మొక్కుబడులను సమరి ్పంచుకుంటూ స్వామి వారి కృపకు పాత్రులవ్వగా అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వాముల వారిని పురవీధుల్లో ఊరేగించారు. ఇదిలా వుండగా పట్టణంలోని శ్రీ కోట వరాంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్న వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పట్టణ నాయకులు జోజోడే కుమార్, టిడిపి రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, టి.టి.రమణ్, గాధిలింగప్ప పూజలు చేపట్టారు.

# గ్రంథాలయ కార్యదర్శి రమ ఆకస్మిక తనిఖీ

పామిడి, మే 14 ప్రభాతవార్త



వేసవి విజ్ఞాన శిభిరాన్ని సందర్శించిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ

జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ ఆదివారం స్థానిక గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయానికి రోజూ వారిగా ఎంతమంది పాఠకులు వస్తున్నారని గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మిని అడిగి తెలుసుకున్న జిల్లా గంధాలయ సంస్థ కార్యదర్శి రమ అక్కడున్న పాఠకుల సందర్శన రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం వేసవి విజ్ఞాన శిభిరాన్ని సందర్శించిన ఆమె వేసవి విరామంలో ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిభిరంను నిర్వహిస్తుండటం శుభపరిణామం అని తెలియజేస్తూ శిభిరంలో మీకు శిభిరంలో ఏమి నేర్పిస్తున్నారని విద్యార్థుల వద్ద ఆరా తీశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి, శిక్షకులు అల్తాఫ్, సురేష్, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తీవ్రస్థాయి ఉద్యమానికి సిద్దమవుతాం

అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో

నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏపి జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం ఆయన అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగుల మధ్య చిచ్చు పెట్టేప్రయత్నం చేస్తున్నారని, ఉద్యోగులు తీవ్రమైన ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం లెక్కల విషయంలో సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. తీవ్రస్థాయి ఉద్యమానికి సిద్దమవుతున్నామని అన్నారు. ఈ నెల 17 నుంచి దశలవారీగా శాంతి యుత ఉద్యమాలు 30వ తేది వరకు చేస్తామని బొప్పరాజు తెలిపారు. ప్రజలు కూడా తమ ఉద్యమానికిమద్దతు తెలపాలని.. ప్రాంతీయ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉద్యమాలు చేస్తున్న ఉద్యోగులను అణచివేసే కుట్ర ప్రభుత్వం చేస్తోందని, అన్ని ఉద్యోగ సంఘాలు కలిసి రావాలని, ఉద్యమాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. మరొక సారి ఛలో విజయవాడ లాంటి ఆలచన కార్యక్రమం రాకముందే ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు వారి డిమాండ్లను వివరించారు.. ప్రభుత్వం కచ్చితంగా పరిష్కరించాలని బొప్పరాజు అన్నారు. ఉద్యోగులకు, ఉద్యోగ నాయకులకు మధ్య మనస్పర్థలు సృష్టించారని, ప్రభుత్వ పెద్దలకు సమయం ఇచ్చామని, ఇక నమ్మే పరిస్థితి లేదన్నారు. ఆత్మగౌరవం కోసం చేస్తున్న ఉద్యమాన్ని ఉద్యోగులంతా గమనించాలన్నారు. 30వ తేది తరువాత మరో పెద్ద ఉద్యమానికి సిద్దమవుతామని బొప్పరాజు స్పష్టం చేశారు.

# కన్నుల పండువగా హనుమాన్ జయంతి

నల్లమాడ మే 14, ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం నల్లమాడలో ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆంజనేయునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్దకోట్లపల్లి ఆంజనేయస్వామి, రెడ్డిపల్లి ఆంజనేయస్వామి, నల్లమాడ ఆంజనేయస్వామి, ఆలయాల్లో స్వామివారికి ఆకుపూజతో పాటు అభిషేకాలు పూజారి రాజగోపాల్ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులకు ఆయా ఆలయాలకు చేరుకొని ఆంజనేయస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

04ATP13_04ATP13.qxd 14-05-2023 PM 11:08 Page 1



## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అమలులో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడం సంతోషం

- జేసిఎస్ ఇన్‌చార్జ్‌ల సేవలు అభినందనీయం - ఇంతే బాధ్యతగా ముందు.. ముందు కూడా కార్యక్రమాలు చేపట్టాలి..! - జేసిఎస్ మండల ఇన్‌చార్జ్‌ల సన్మాన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చర్చిస్తున్న తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి , మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, మే 14 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌ల సేవలు అభినందనీయమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి కొనియాడారు. మా నమ్మకంనువ్వే జగన్ కార్యక్రమం అమలులో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడంతో ఆదివారం అనంత పురంలో జేసీప ఇన్‌చార్జ్‌లకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని జేసిఎస్ ఇన్‌చార్జ్‌లకు మంత్రితోపాటు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సన్మానించారు. వారితోపాటు శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాప్తాడు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ సురేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అతితక్కువ కాలంలోనే విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం. మా నమ్మకంనువ్వేజగన్ కార్యక్రమం అమలులో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడం సంతోషం. ఇంతే బాధ్యతగా ముందుముందు కూడా కార్యక్రమాలు చేపట్టాలి.మన ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుని మేనిఫెస్టోలో పెడుతున్నారు. చంద్రబాబుపాలనతో దుబారాలు, దోపిడీల వల్ల 2.50 లక్షల కోట్ల రూపాయలు అప్పులుచేసి రాష్ట్రఖజానాను లూటీ చేశారని స్వయంగా కాగ్ నివేదిక ఇచ్చిందన్నారు. చంద్రబాబు మోసాలు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం చేస్తున్న మంచిని జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి :** ముందుగా ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు.

## శ్రీలక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



శ్రీలక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

**అనంతపురం రూరల్,మే14ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,సర్పంచ్ గంగాధర్‌రెడ్డి,గ్రామ పెద్దలు,ఆలయా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్ని శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో నేను పాల్గొన్ని శ్రీలక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేయించడం ఎంతో సంతోషంగా ఉందని రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలను చల్లగా చూడాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య,మండల కన్వీనర్ గోవిందరెడ్డి, వైఎస్సాఆర్‌సిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభిమానమే నాకు ఆయుష్షు..!

- జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
- టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్
- గజమాలలతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్న నాయకులు
- వందలాది మందికి కార్యకర్తలు, అభిమానులకు భోజనం ఏర్పాటు



టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త**

ప్రజల అభిమానమే నాకు ఆయుష్షు అని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఆయన తన జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే జిల్లా కేంద్రం నుండి వస్తూ మార్గమధ్యంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన చిన్నముష్టూరు గ్రామంవద్దగల శ్రీ కల్లంబండ ఆంజినేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆయన పార్టీ కార్యాలయానికి చేరుకోగానే పెద్దఎత్తున బాణాసంచా పేల్చి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్‌చేయగా షాలువాలుకప్పి గజమాలలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి అభిమానులు ఎగబడ్డారు. అనంతరం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాను పుట్టింది 1965లో అయినా 1994లో ఉరవకొండ నియోజకవర్గం తనను రాజకీయంగా జన్మనిచ్చిందన్నారు. నియోజకవర్గంలో నాటి నుంచి నేటి వరకు తనను నా అన్న, నా తమ్ముకు, మా కొడుకు అంటూ ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మీకోసం, మీ అభిమానం కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి గాను నియోజకవర్గం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతోపాటు అనాధ పిల్లలు తరలిరాగా వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, అనంతపురం పార్లమెంటు ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ బి.సి.మారెన్న, నాయకులు ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, నెట్టం రాంబాబు, నర్రా కేశన్న, వేల్పుల శ్రీనివాసులు, యేళ్ల తిమ్మప్ప, పి.రాజేష్, పాల గోవిందు, చల్లా భగవాన్, చాబాల అల్లాబకాష్, పామిడి నూర్, బెలగల్ షమ్ము, తాజుద్దీన్, మీనుగ పెద్దన్న, శంకర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



ఆనాధ పిల్లలతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

## ముచ్చటగా మూడో విడత సంక్షేమయాత్ర

- 12 రోజుల పాటు 40 గ్రామాల్లో 130 కి.మీ. సాగనున్న యాత్ర
- నియోజకవర్గంపై మరింత పట్టు సాధించే దిశగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి



ప్రజా సంక్షేమయాత్రలతో పెద్దారెడ్డి విభిన్నపంథా..!

**తాడిపత్రి, మే14, ప్రభాతవార్త:**

ప్రత్యర్థుల చర్యలను, మాటలను పట్టించుకోకుండా తాను అనుకున్నది తాను చేయడమే లక్ష్యం చేరడానికి మార్గమని నమ్మే తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముందుకు సాగుతున్నారు. వెంట పట్టుమని పదిహేను మంది లేరనే ప్రత్యర్థుల హేళనను పట్టించుకోకుండా తనవెంట వేలాది మంది జనం నడచి వస్తున్నారని, వస్తారని ప్రత్యక్షంగా కళ్లకు కట్టేలా చూపుతున్న నాయకుడు పెద్దారెడ్డి. ఆదిశగానే పెద్దడుగూరు, పెద్దాపప్పూరుసంక్షేమయాత్రలను ఆయనవిజయవంతం చేయగలిగారు. ముచ్చటగా మూడో విడత సంక్షేమ యాత్రను తాడిపత్రి గ్రామీణ ప్రాంతంలో సోమవారం నుంచి ప్రారంభించనున్నారు. ఈ నెల 27న గన్నెవారిపల్లిలో జరిగే ముగింపు సభతో ఈ పాదయాత్ర ముగియనుంది.

**12 రోజుల్లో 40 గ్రామాల్లో 130 కి.మీ. యాత్ర :** తాడిపత్రి గ్రామీణ ప్రాంతంలోని సుమారు 40 గ్రామాలను చుట్టేస్తూ 12 రోజులపాటు 130 కి.మీ. మేర ఎమ్మెల్యే ప్రజా సంక్షేమయాత్ర సాగనుంది. తాడిపత్రి మండలంలోని దాదాపు 70 వేల మంది జనం చర్చించుకునేలా, 49,150 మంది ఓటర్లను ఆకట్టుకునేలా తన పాదయాత్రకు ఎమ్మెల్యే రూపకల్పన చేశారు. రోజుకు సగటున మూడు గ్రామాలను సందర్శిస్తూ 11 గ్రామాల్లో ఆయన పల్లెనిద్రలు కూడా చేయనున్నారు. తాడిపత్రి-బుగ్గ, తాడిపత్రి-ఇగుడూరు, తాడిపత్రి-యర్రగుంటపల్లి, తాడిపత్రి-వంగనూరు మధ్యన ఉన్న జాతీయ రహదారుల గుండా కూడా ఈ సంక్షేమ యాత్ర సాగనుంది. ఎక్కడైతే రాత్రి బస చేస్తారో అక్కడే సమీప గ్రామాలకు సంబంధించిన గ్రామస్థాయి నాయకులు, మండలస్థాయి నాయకులతో సమన్వయ, రాజకీయ సమీక్షలు నిర్వహిస్తే మరింత ప్రయోజనం చేకూరనుందని స్థానిక నాయకులు పలువురు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతానికే ప్రాధాన్యత :** వైకాపాకి కంచుకోటలా ఉండేది గ్రామీణ ప్రాంత ఓటర్లేననేది నియోజకవర్గ వ్యాప్తంగా వినిపోస్తున్న మాటే. ఆ దిశగా పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, తాడిపత్రి, యాడికి మండలాల్లో పట్టు నిలుపుకుంటూనే తాడిపత్రి పురపాలక పరిధిలోనూ పట్టు సాధించడానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పావులు కదుపుతున్నారు. తమకు పెట్టని కోటలా ఉన్న పెద్దవడుగూరు, గత ఎన్నికల్లో మంచి ఆదరణ చూపిన యాడికి మండలాల్లో గత ప్రజాదరణను నిలుపుకుంటూనే, ప్రత్యర్థుల సొంత మండలమైన పెద్దపప్పూరు మండలంలోనూ, ప్రత్యర్థులకు మంచి పట్టుందని ప్రచారం సాగుతున్న తాడిపత్రి మండలం, తాడిపత్రి పురపాలకాల్లోనూ పట్టు పెంచుకునేలా ఈ ప్రజా సంక్షేమయాత్రలు ఎంతోకొంత మేలు చేకూరుస్తాయని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. పాదయాత్రల ముగింపు సభలకు వస్తున్న జనసందోహం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలో ఉత్సాహం నింపుతోంది.

## శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత...



శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం రూరల్,మే14ప్రభాతవార్త:**

హనుమాన్ జయంతి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్ని కోర్టు రోడ్డులోని శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమాన్ జయంతి కార్యక్రమంలో నేను పాల్గొన్ని శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేయించడం ఎంతో సంతోషంగా ఉందని రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలను చల్లగా చూడాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న జిల్లా ప్రధానన్యాయమూర్తి



జడ్జిని సన్మానించిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, మే 14 ప్రభాతవార్త**

పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాన్ని ఆదివారం అనంతపురం జిల్లా ప్రధానన్యాయమూర్తి శ్రీనివాసులు కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ, కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మురళిస్వామి స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయ శిల్పకళ, ఆలయ విశిష్టత గురించి తెలియచేశారు. అనంతరం ఆయనకు పూలమాల వేసి శాలువా కప్పి ఆలయ చిత్రపటం అందచేసి ఆశీర్వచనం చేశారు. ఆయన సతీమణికి అమ్మవారి యొక్క పసుపు, కుంకుమ అమ్మవారి చీర, అందచేశారు. జిల్లా ప్రధానన్యాయమూర్తి మొదటిసారిగా తాడిపత్రికి రావడంతో ఆయనకు డిఎస్‌పి గంగయ్య మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ, కమిటీ సభ్యులు నాగిశెట్టి సంజన్న, రూరల్ సిఐ గౌస్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




కళ్యాణోత్సవానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే,స్వామివారి ఆశీస్సులను తీసుకుంటున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకి స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వైవిఆర్, మాజీ ఎమ్మెల్యే మధు



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

**గుత్తి, మే 14 ప్రభాతవార్త**

పట్టణంలోని తాడిపత్రి రోడ్డులోని స్పందన ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జిరిగిన డాక్టర్ నాగేంద్ర కుమారుడు హరికిరణ్ వివాహ వేడుకకు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వె.వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ వీర, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డిలతో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఆయా పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించారు.

## సంఘీభావ పాదయాత్రకు తరలి రండి

- లోకేష్ పాదయాత్ర ఒక మైలురాయిని చేరుకుంటోంది - ఊరూరా తరలివచ్చి లోకేష్‌కు మద్దతు చెబుదాం
- రాప్తాడు టీడీపీ శ్రేణులకు, ప్రజలకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు
- సజ్జల కాలవ నుంచి పాపంపేటలోని రాములవారి దేవస్థానం వరకు 8 కిలోమీటర్ల పాదయాత్ర



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, మే 14 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజుల మైలురాయిని చేరుకుంటున్న తరుణంలో.. రాప్తాడు నియోజకవర్గంలో సంఘీభావ పాదయాత్ర జరగనుంది. సోమవారం జరగనున్న ఈ పాదయాత్రకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన స్వగృహంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జనవరి 27న మొదలైన లోకేస్ పాదయాత్ర ఈనెల 15వతేదికి 100రోజుల మైలురాయిని చేరనుందన్నారు. అనేక అడ్డంకులు అధిగమిస్తూ.. విశేష ప్రజాధరణతో ముందుకు సాగుతున్న నారా లోకేస్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సంఘీభావ యాత్రలో భాగంగా స్థానికంగా పాదయాత్ర చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 5వేల మంది పార్టీ శ్రేణులతో 8 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంఘీభావ పాదయాత్ర అనంతపురంరూరల్ మండలం, కళ్యాణదుర్గంరోడ్డులో ఉన్న సజ్జల కాలువ ఆంజినేయస్వామి గుడి దగ్గర నుంచి ప్రారంభమై, కురుగుంట, అక్కంపల్లి, ఎన్ఆర్ కాలనీ, కక్కలపల్లి కాలనీ పాపంపేటలోని రాములవారి దేవస్థానం వరకు కొనసాగనుంది. ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని, అక్కడి నుంచి మధ్యాహ్నం రాములవారి దేవస్థానం వరకు కొనసాగుతుందన్నారు. పాదయాత్రలో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అల్పాహారం, తాగునీరు, మజ్జిగ, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పాదయాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేస్ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు ప్రజలు కూడా తరలి రావాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రామగిరి మండల కన్వీనర్ కురుబ సుధాకర్, హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు బడముద్దల రంగయ్య పాల్గొన్నారు.

## ప్రజలకు సంతృప్తినిచ్చేది అన్నదానం ఒక్కటే..!

- ఆలమూరు కుటుంబీకులు అన్నదాన కార్యక్రమంలో వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి



అన్నదానం నిర్వహిస్తున్న వైసీపీ నేత అనంత చంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మే 14 ప్రభాతవార్త**

ప్రజలు ఇక చాలు అని సంతృప్తి చెందేది అన్నం విషయంలో మాత్రమేనని అలాంటి అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో గొప్పదని వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆలమూరు నరసమ్మ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబీకులు ఆదివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ సీనియర్‌నేత అనంద చంద్రారెడ్డి రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాల కన్నా అన్నదానం మహాభాగ్యమని అలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన ఆలమూరు కుటుంబీకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆలమూరు కుటుంబీకులు మాజీ ఎంపిపి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, భవిష్యారెడ్డి, రాఘవేంద్రరెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు గౌస్‌బేగ్, దిలీప్‌రెడ్డి, పెన్నోబిలేసు, గోపాల్‌మోహన్, కృష్ణం రఘు, సురేష్, సాయిట్రస్టుప్రతినిధులు విజయసాయి, రిటైర్డ్ ఐఎఎస్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శీనెట్టికంటుని సేవలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



శ్రీవారిని దర్శించుకుంటున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తదితరులు.

**గుంతకల్లు, మే 14 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామివారిని గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు వై.వెంకట్రామిరెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం శ్రీ హనుమజ్జయంతి కార్యక్రమాలను పురస్కరించుకుని దేవాలయ అధికారుల ఆహ్వానం మేరకు కార్యక్రమాల చివరిరోజున ఆయన తన అనుయాయుల, అభిమానుల, వైకాపా కార్యకర్తలతో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈక్రమంలో ఆయన ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం దేవాలయ సాంప్రదాయపద్ధతిన స్వాగతించి ఆలయ ప్రదక్షిణ గావింపుతో శ్రీవారి దర్శన భాగ్యంగా ప్రత్యేక పూజల నిర్వహణగా ఆయన వంశ నామగోత్రములతో కుంకుమార్చనలను వైధికంగా నిర్వహించారు. తదుపరి ఆలయ సాంప్రదాయానుసారం ఆయనకు శ్రీవారి ఆశీర్వాదములతో శ్రీవారి ప్రసాదంగా కండువాతో సత్కరించి తీర్థప్రసాదము వితరణ గావించారు.

## కొండూరు మల్లికార్జునకు ఘనంగా నివాళి

**హిందూపురం, మే 14 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గంలో మానవత్వానికి, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న దివంగత మార్కెట్‌యార్డుమాజీచైర్మన్, మాజీ ఎంపిపి కొండూరు మల్లికార్జునకు ఆదివారం నాయకులు, ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. లేపాక్షి మండలం కొండూరు గ్రామంలో మల్లికార్జునస్వామికి శివగణారాధన కార్య క్రమాన్ని నిర్వహించారు. మల్లికార్జునతో వున్న అనుబంధం, ఆయన అనేకమందికి చేసిన సేవా కార్యక్రమాలను పలువురు గుర్తు చేసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. వీరశైవసంఘం నాయకులతో పాటు మహిళా సంఘం అధ్యక్షురాలు ముద్దమ్మ నివాళులు అర్పించారు. వైసిపి సీనియర్‌నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పరిసర గ్రామాల ప్రజలు సన్నిహితులు పెద్దసంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న మహిళా అధ్యక్షురాలు ముద్దమ్మ

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

**ఆత్మకూరు, మే 14 ప్రభాతవార్త**

హనుమజ్జయంతిని పురిష్కరించుకుని ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. మండలంలోని పి.సిద్ధరాంపురం గ్రామంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు పెద్దఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం